**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.27-08-2021.**

# కరణం రాహుల్ హత్య కేసులో ఏడుగురు నిందితుల అరెస్ట్

ది.19.08.2021వ తేదీ ఉదయం విజయవాడ, మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని, ఠాగూర్ రైస్‌మిల్లు వద్ద ఎపి16ఎఫ్ఎఫ్9999 నంబరు గల ఫోర్డ్ కారులో డ్రైవర్ సీటులో ఒక వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు మాచవరం పోలీస్ స్టేషన్ ఇంఛార్జి ఇన్‌స్పెక్టర్ శ్రీ సత్యనారాయణ గారు మరియు వారి సిబ్బందితో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని కారును పరిశీలించి సదరు కారు డోరును మెకానిక్ సహాయంతో ఓపెన్ చేయించి, ఆప్రదేశంలో క్లూస్ విభాగాల ద్వారా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి నేరస్థలంలో లభ్యమైన ప్రత్యక్ష ఆధారాల సాక్షిగా అది హత్యగా నిర్ధారించి, హత్యకు గురి అయిన వ్యక్తి పెనమలూరు మండలం, తాడిగడప 100 అడుగుల రోడ్డులోని వివాన్ విల్లాస్‌లో నివాసం ఉంటున్న పారిశ్రామికవేత్త కరణం రాహుల్(30)గా గుర్తించి, అతని తండ్రి కరణం రఘువరావు గారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్.నెం.555/2021 సెక్షన్ 302, 323, 201, 212, 120(బి) రెడ్ విత్ 34 ఐ.పి.సి.గా కేసు నమోదు చేయడం జరిగింది.

విజయవాడ, మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని బందరు రోడ్డుకు సమీపంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఎవరికీ అనుమానం రాకుండా కరణం రాహుల్‌ను కారులో పథకం ప్రకారం హత్య చేసి, సంచలనం కలిగించిన ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీస్ విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్. మరియు విజయవాడ నగర ఇంఛార్జ్ పోలీస్ కమీషనర్ శ్రీ జి.పాల్ రాజు, ఐ.పి.ఎస్. గార్ల ఆదేశాల మేరకు ఈస్ట్ డి.సి.పి. శ్రీ వి.హర్షవర్ధన రాజు గారి ఆధ్వర్యంలో ఈస్ట్ ఏ.డి.సి.పి. శ్రీ ఎమ్.రామకృష్ణం రాజు, టాస్క్‌ఫోర్స్ ఏ.డి.సి.పి. డా॥ శ్రీ కె.వి.శ్రీనివాసరావు, సెంట్రల్ ఏ.సి.పి. శ్రీ ఎస్.ఖాదర్ బాషా, టాస్క్‌ఫోర్స్ ఏ.సి.పి. శ్రీ జి.వి.రమణమూర్తి, ఇన్‌స్పెక్టర్‌లు శ్రీ ప్రభాకర్, శ్రీ సత్యనారాయణ, శ్రీ సురేష్ రెడ్డి మరియు వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏ.డి.సి.పి. శ్రీ లక్ష్మీపతి గారు, ఏ.సి.పి. శ్రీ రవికాంత్ మరియు వారి సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు, సంఘటన జరిగిన ప్రదేశం మరియు నిందితులు ప్రయాణించిన మార్గం పరిగణలోకి తీసుకుని ఆ ప్రాంతంలో గల సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా ఈ హత్య పాత నేరస్తుల పనా లేక ఇంకెవరైన చేశారా అనే అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు.

<u>మృతుని వ్యాపార లావాదేవీలు:</u>

ప్రకాశం జిల్లా, ఒంగోలు, జెడ్.పి. కాలనీకి చెందిన కరణం రాహుల్(30), కెనడాలో ఎమ్.ఎస్. పూర్తి చేసి ప్రస్తుతం విజయవాడ, పెనమలూరు మండలం, తాడిగడప 100 అడుగుల రోడ్డులోని వివాన్ విల్లాస్‌లో నివాసం ఉంటున్నాడు. 2015వ సంవత్సరంలో జి.కొండూరులో జిక్సిన్ సిలిండర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట విజయవాడకు చెందిన కోరాడ విజయకుమార్‌తో వ్యాపారం చేస్తుండగా, ఇటీవల కాలంలో చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం ఎమ్.సి.పల్లె వద్ద జిక్సిన్ గ్యాస్ సిలిండర్ల పరిశ్రమకు శంకుస్థాపన కూడా చేసినట్లు తెలిసింది. ఈ హత్యకు గల కారణం ఆర్థిక లావాదేవీల కారణంగా జరిగిందా అనే దానిపై అనుమానాలు వ్యక్తం అవ్వడంతో ఆ కోణంలో విచారణ చేయడం జరిగింది.

ఈ కేసులో ప్రధాన నిందితుడు అయిన **కోగంటి సత్యనారాయణ అలియాస్ సత్యం(ఏ-2)ను** ది.23.08.2021వ తేదీన బెంగుళూరు ఎయిర్‌పోర్టు నందు ఎ.పి. పోలీసులు అదుపులోకి తీసుకుని ట్రాన్సిట్ వారెంట్ ద్వారా విజయవాడ తీసుకుని వచ్చి కోర్టునందు హాజరు పరచడం జరిగింది. అతనికి 14 రోజులపాటు జుడీషియల్ రిమాండ్ 1వ ఎ.సి.ఎమ్.ఎమ్. కోర్టు ఇవ్వడం జరిగింది. కోర్టులో పోలీస్ కస్టడీ నిమిత్తం పిటీషన్ వేయడమైనది.

**ఈ క్రమంలో మాచవరం పోలీసు వారికి వచ్చిన సమాచారం మేరకు ది.26.08.2021వ తేదీన నిడమానూరు, రైల్వే ట్రాక్ వద్ద 1) నిందితుడు కోరాడ విజయకుమార్‌ను(ఏ-1), 2) నల్లూరు రవికాంత్(ఏ-14)ను మరియు పడవలరేవు సెంటర్ వద్ద విజయకుమార్ డ్రైవర్‌లు అయిన 3) కతారపు కోటేశ్వరరావు అలియాస్ కోటీ(ఏ-10), 4) కతారపు గాంధీ బాబు అలియాస్ గాంధీ(ఏ-11)లను మరియు ది.27.08.2021వ తేదీన మధురానగర్ వద్ద 5) కిలారి అనంత సత్యనారాయణ(ఏ-6)ను, నున్న ప్రాంతంలో 6) షేక్ మహలబూబ్ జానీ(ఏ-8)లను అరెస్ట్ చేయడం జరిగింది.**

*(మిగతాది తరువాత పేజీలో...)*

**విచారణలో....** కోరాడ చిట్ ఫండ్స్ ఫైనాన్స్ వ్యాపారి అయిన కోరాడ విజయకుమార్ మరియు తన పార్ట్నర్ అయిన చాగర్ల గాయిత్రి వీరిద్దరు చిట్ ఫండ్స్ కంపెనీ నడుపుతున్నారు. మృతుడు కరణం రాహుల్ నడుపుతున్న జిక్సిన్ సిలిండర్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని విజయకుమార్ పార్ట్నర్‌షిప్‌తో 2015వ సం॥లో జి.కొండూరులో ప్రారంభించగా సదరు కంపెనీకి రాహుల్ ఎమ్.డి.గాను విజయకుమార్ మరియు బొబ్బా స్వామి కిరణ్‌లు డైరెక్టర్లుగా కంపెనీ నిర్వహించడం జరిగింది. సదరు కంపెనీ నందు రాహుల్ 40 శాతం వాటా, విజయకుమార్ 30 శాతం వాటా, బొబ్బా స్వామి కిరణ్ అను అతను 10 శాతం వాటా, బొబ్బా రాహుల్ చౌదరి మరియు తన తండ్రి బొబ్బా వెంకటేశ్వరరావు (షేర్ హోల్డర్స్) ఇద్దరిది కలిపి 20 శాతం వాటాతో నడుపుతుండగా, జి.కొడూరులో స్థాపించిన జిక్సిన్ సిలిండర్స్ మ్యానిఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పెట్టుటకు తన చిట్‌పండ్స్ కంపెనీ యొక్క సైట్ డాక్యుమెంట్స్ తనఖా పెట్టడం జరిగింది. తదుపరి 2019సం॥లో జరిగిన జనరల్ ఎలక్షన్‌లో విజయకుమార్ ఇంటిపెండెంట్ అభ్యర్థిగా పశ్చమ నియోజక వర్గం నుండి పోటీ చేయగా ఆ ఎలక్షన్ సమయంలో ఎక్కువ నగదు ఖర్చు చేయడంవలన అప్పులు ఎక్కువ కావడంతో అప్పులు ఇచ్చిన వారి నుండి ఒత్తిడి ఎక్కువ కావడంతో, విజయకుమార్ తన డాక్యుమెంట్స్ తనకు ఇప్పించమని మరియు జిక్సిన్ కంపెనీని వ్యాల్యువేషన్ చేయించి తను పెట్టుబడి పెట్టిన నగదును తిరిగి ఇచ్చివేయమని ఒత్తిడి చేసినా, రాహుల్ నుండి ఎలాంటి స్పందన లేకపోవడం, కంపెనీకి సంబంధించి ఎలాంటి బోర్డుమీటింగ్‌లు మరియు లావాదేవీల గురించి చెప్పడకపోవడం, అలాగే విజయకుమార్ దూరపు బంధువు అయిన శ్రీనాథ్ అలియాస్ సీతయ్య 10 లక్షల పెట్టుబడి పెట్టగా జిక్సిన్ సిలిండర్స్ మ్యానిఫ్యాక్చరింగ్ కంపెనీ నందు లాజిస్టిక్ మెయింటినెన్స్ ఇప్పిస్తానని చెప్పి ఇవ్వకపోవడం మరియు విజయకుమార్ పార్టనర్ అయిన చాగర్ల గాయిత్రి తన కుమార్తె పి.జి. మెడికల్ సీట్ ఎన్.ఆర్.ఐ. కోటాలో ఢిల్లీ నందు ఎయిమ్స్‌లో ఇప్పిస్తానని 6 కోట్లు విజయకుమార్ మధ్యవర్తిగా ఉండి ఇవ్వగా, రాహుల్ ఎటువంటి మెడికల్ సీట్ ఇప్పించకపోవడం వంటి కారణాల చేత ఎలాగైన హత్య చేసి దాని ద్వారా తన వాటాను కోగంటి సత్యానికి అమ్ముదామని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో రాహుల్‌ను విజయకుమార్ మరియు కోగంటి సత్యంలు పలు మార్లు బెదిరించడం కూడా జరిగింది.

ది.18.08.2021వ తేదీన సాయంత్రం 07.30 గంటల సమయంలో రాహుల్ విజయకుమార్‌కు ఫోన్ చేసి కంపెనీ లావాదేవీల గురించి మాట్లాడదాం అని రాహుల్ చెప్పడంతో తనను ఎలాగైనా అంతం చేయాలని అవకాశం కోసం చూస్తున్న విజయకుమార్ ముందస్తు పథకం రచనలో భాగంగా రాహుల్‌ను సీతారామపురం సిగ్నల్ వద్ద గల తన చిట్‌ఫండ్ కంపెనీ వద్దకు పిలిపించి, రాహుల్ తన ఎపి16ఎఫ్ఎఫ్9999 నంబరు గల ఫోర్డ్ కారులో అక్కడకు రాగా, ముందస్తు హత్య ప్రణాళికలో భాగంగానే రాహుల్ కారు తాళాలను రాజాబాబు తీసుకుని మరో డ్రైవర్ అయిన కోటికి ఇచ్చి మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఠాగూర్ రైస్‌మిల్ వద్ద సిరీ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ రోడ్డు పక్కన కారును పెట్టుకుని ఉండమని చెప్పడం జరిగింది. ఆతరువాత విజయకుమార్‌కు వరసకు మేనల్లుడు మరియు జిక్సిన్ కంపెనీ సెక్యూరిటీకి ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న సీతయ్య, కోగంటి సత్యం అనుచరుడు మరియు సీతయ్యకు స్నేహితుడు అయిన బాబురావు మరియు విజయకుమార్ సన్నిహితుడు అయిన అనంత్‌లు రాహుల్‌తో కంపెనీ లావాదేవీల విషయమై మాట్లాడుతుండగా వారి మధ్య ఘర్షణ వాతావరణం కల్గించి రాహుల్‌ను కొట్టి, ముందస్తు పథకం ప్రకారం విజయకుమార్ యొక్క మరో డ్రైవర్ అయిన కోటి తీసుకుని వచ్చిన రిడ్జి కారు నందు విజయకుమార్ బలవంతంగా రాహుల్‌ను ఎక్కించే క్రమంలో రాహుల్ యొక్క ఐ ఫోన్‌ను స్విచ్ ఆఫ్‌చేసి అనంత్ ఆఫీస్ బాయ్ రమేష్‌కు ఇచ్చి ఎక్కడైనా కాలవలో పడవేయమనగా రమేష్ కాలవలో పడవేడం జరిగింది. అంతట విజయకుమార్, బాబురావు మరియు సీతయ్యలు రాహుల్‌ను కొట్టి కారులో ఎక్కించుకుని రాజాబాబు డ్రైవర్‌తో కోగంటి సత్యం యొక్క దుర్గాకళామందిల్ థియేటర్‌లో గల ఆఫీస్‌కు తీసుకుని వెళ్లగా, అప్పటికే అక్కడకి కోగంటి సత్యం, తన అనుచరుడు పిల్లి జగదీష్ మరియు అనంత్‌లు వేచి యుండగా, వారు ముందుగానే జిక్సిన్ కంపెనీకి సంబంధించిన ఎమ్.ఒ.యు., అఫిడవిట్ మరియు ఇతర డాక్యుమెట్స్‌ను తయారు చేసుకుని ఉంచుకున్న వాటిపై రాహుల్‌ను కొట్టి, బెదిరించి, బలవంతంగా సంతకాలు చేయించుకున్నారు. అనంతరం కోగంటి సత్యం రాహుల్‌తో ఇక మనకు పని లేదు వీడినితీసుకుని వెళ్ళి పథకం ప్రకారం చంపివేయమని చెప్పడం జరిగింది.

అంతట విజయకుమార్, బాబురావు, సీతయ్యలు రిడ్జి కారులో డ్రైవర్ రాజాబాబుతో రాహుల్‌ను తీసుకుని డ్రైవర్ కోటి ముందుగా పార్క్ చేసి పెట్టన రాహుల్ యొక్క కారు ఉన్న ప్రదేశానికి తీసుకుని వెళ్ళి, రాహుల్‌ను తన కారులో కూర్చోపెట్టి విజయకుమార్, సీతయ్య, బాబురావు ముగ్గురూ కలసి పథకం ప్రకారం ఫోన్ చార్జర్ వైర్ సహాయంతో రాహుల్ మెడకు బిగించి, ఊపిరి ఆడకుండా చేసి, అతి కిరాతంకంగా హత్య చేసి, ఎవరికీ అనుమానం రాకుండా అక్కడ నుండి రిడ్జి కారులో కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్యంగారి దొడ్డి వద్దకు చేరుకుని, విజయకుమార్ కలెక్షన్ ఏజెంట్ అయిన జానీకి ఫోన్ చేసి చాగర్ల గాయత్రి వద్ద నుండి కొంత నగదు తీసుకుని రమ్మని చెప్పగా జానీ తీసుకొచ్చి ఇచ్చిన సదరు నగదులో కొంత సీతయ్య మరియు బాబురావులను ఇచ్చి, అక్కడ నుండి కారు డ్రైవర్ రాజాబాబుతో కలసి కారులో విజయకుమార్ రామవరప్పాడు వెళ్ళుతూ, నల్లూరు రవికాంత్‌కు ఫోన్ చేసి రమ్మనగా, తన క్రేటా కారులో అక్కడకు రాగా, రాజాబాబుకు కొంత నగదు ఇచ్చి, విజయకుమార్ అక్కడ నుండి రవికాంత్ ఇంటికి, రవికాంత్ కారులో వెళ్ళినట్లు వెల్లడైనది.

ఈ కేసులో ముద్దాయిలను పోలీసు రిమాండుకు తీసుకోవలసి ఉన్నది. తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నది.

--x--